అమృత కలశం క్రైం కథల పోటీలో ఎన్నికైన కథ

# పోలీసు కేసు

కానిస్టేబులు అప్పారావు 'ఆ నెలలో ఏ కేసూ బుక్ చేయలేకపోయాడని' పొద్దున్నే ఎస్సై తిట్టిన తిట్లని నెమరేసుకుంటున్నాడు. ఎవరు ఏ ఏ పరిస్థితుల్లో దొరికినా 'బుక్ చేసి కేసెట్టే'యాలని గొప్ప దీనిగా వున్నాడు. అందుకే ఒంటి గంటయినా వీథులు గాలిస్తూ మురికి పేట చేరుకున్నాడు. అప్పుడే కరెంట్ పోయింది. చంద్రుడూ డ్యూటీ ముగించేస్తున్నాడు. అలాటి గుడ్డి వెలుగులో అతని నిద్ర కళ్లకి దూరంగా ఏవో రెండు ఆకారాలు కనబడ్డాయి. విజిల్ వేశాడు. పోలీసు విజిల్‌కి కుక్కలు మొరిగాయి. ఆ ఆకారాలు మరి కొంచెం స్పీడుగా అడుగులు వేశాయి. కేసు దొరికిందనుకున్నాడు. 'ఓ మగా - ఓ ఆడా' గుట్టు చప్పుడు వ్యవహారం కోసం రోడ్డు మీద దేవులాడుతున్నట్టు పసిగట్టేసాడు. పరుగు లంకించాడు. కుక్కలు మొరుగులకీ, కానిస్టేబుల్ విజిల్‌కీ వెనుదిరిగిన వాళ్ళు అతను పరుగు కూడా కనిపించే సరికి - వాళ్లూ పరిగెత్తారు. ప్రక్క సందులో కెళ్లిపోయారు. అప్పారావు టార్చి వేశాడు. సందులు వెతికాడు. పట్టుకున్నాడు. వాళ్లేం చెప్పినా, ఎలా చెప్పినా వినలేదు. "దొంగ నా ** ఈ యప్పారావు కళ్లే కప్పుదామనుకున్రా. పదండి. ఈ రాత్రికి మీరు కొట్లో తొంగుందురు గాని' అని లాఠీతో రెండు దెబ్బలు కొట్టి స్టేషన్‌కి తీసికెళ్లాడు. అక్కడ కెళ్లాక ఏం అనుకున్నాడో గానీ - ఇద్దర్నీ చెరో సెల్‌లో పెట్టేసాడు.

తెల్లారేకా విజయగర్వంతో ఎస్సైగారికి సెల్యూట్ కొట్టి రాత్రి 'ఎబిచారం' కేసొకటి బుక్ చేసినట్టు చెప్పాడు. ఎస్సైగార్ని తీసుకొని మొదటి సెల్ దగ్గరకి వెళ్లాడు. వాడు గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. అప్పారావు కానిస్టేబుల్ వాడిని లాఠీతో కొట్టి లేపాడు. వాడు బెంబేలు పడి పోతూ లేచాడు. ఆత్రుతగా నమస్కరించాడు. 'నానేం తప్పు సెయ్యనేదండీ' అని వాడంటుంటే "హోర్నియ్యిరా నా కొడకా! మరి నేన్రా తప్పు సేసిందీ?" అని మరో దెబ్బ కొట్టి ప్రక్క సెల్‌కి నడిచాడు.

"ఆ లంజ నిందులో పెట్టావ్వార్!" అని తలెత్తే సరికి కనిపించే దృశ్యం అప్పారావుని దిగ్భ్రాంతుణ్ణి చేసింది. గజగజా వణికిపోయాడు. ఎస్సై పళ్లు పటపటా కొరుకుతూ 'ఎబిసారం' కేసు బుక్ చేసానన్నావు. వీణ్ణి చూపెడుతున్నావేంటి? అదేదీ?' అని గద్దించాడు.

అప్పుడే నిద్ర నుంచి లేచి ఆడ వేషం విప్పు కుంటున్న జముకుల ఎంకన్న "దండాలు బాబుగోరూ! రేత్రి ఒంటి గంట వరకూ జముకుల పాట పాడుకుని ఏసొన్నయినా ఇప్పకోకుండా వస్తా వుంటే జవానుగారి బిగిల్ ఇనిపించి నాదండీ. మాం బయానికి పారెత్తుకొని పారెత్తుకొని వత్తుంటే మమ్మల్ని పట్టుకున్నారండీ. మాం 'ఎబిసారం' సెయ్యనేదండీ అని జాకెట్ విప్పుకొని బ్రా తీస్తున్నాడు.

ఎస్సైకి సిగ్గు వేసింది. అప్పారావుని చూస్తే జాలేసింది. పక్కకి పిలిచాడు. వీళ్లని పేకాట కేసు క్రింద బుక్ చేయి అన్నాడు.

అప్పారావు ఎగిరి గంతేశాడు.

— పి. వి. బి. శ్రీరామమూర్తి.

అమృతకలశం

క్షణం కారు డ్రైవర్లొకవైపు, రిక్షా డ్రైవర్లొకవైపు నిలబడి బూతుల పంచాగ శ్రవణం మొదలెట్టారు.

వాళ్ళలా పోట్లాడుకోవటం రిక్షా నుండి కింద పడ్డ అతనికి యిష్టంగా వున్నట్లు లేదు. లేచి వళ్ళు దులుపుకుని నెమ్మదిగానడిచి వెళ్ళిపోసాగాడతను.

నల్లటి దేహచ్ఛాయ, బట్టతల, ముతక పంచె, లుంగీలా కట్టాడు. అరచేతుల చొక్కా వేసుకున్నాడు.

డ్రైవర్ల పోట్లాట చూడటంలో నిమగ్నమైపోయిన జనం అతను వెళ్లిపోవటం గమనించలేదు.

అతను వెళ్ళటం చూచిన శశికి మనసులో ఏదో హెచ్చరిక వినపడ్డట్లు అనిపించింది.

పరీక్షగా అతనివంక చూచాడు.

మోచేతులకింద నేలమీద పడ్డప్పుడు డోక్కుపోయినట్లుంది. కొంతమేర రక్తం చిమ్మి ఎర్రగా వుంది, కాని మరి కొంతమేర చర్మం దోరపండిన టమోటో రంగులో వుంది. "ఇతను చర్మానికి నల్లరంగు వేసుకోలేదు గదా?" అన్న అనుమానం వచ్చింది శశికి. అప్రయత్నంగా శశి చూపులు అతని ఎడమ చెవివైపు ప్రసరించాయి. అతని ఎడమ చెవి తమ్మె చిన్నదిగా వుండడం గమనించాడు.

"ఈలాటి చెవి వున్న వ్యక్తిని ఎక్కడో చూచాను" అంటూ ఆలోచించసాగాడు.

విడియో కెమెరా చూపించిన వ్యక్తికి ఎడమ చెవి తమ్మె చిన్నదిగా వున్నది అని గుర్తొచ్చింది.

వొడ్డూ పొడుగూ సరిపోయింది! చర్మం రంగు మార్చుకున్నా చెవి తమ్మెను మార్చలేకపోయాడతను.

అతను రిక్షా నుండి పడిపోయి దెబ్బలు తగిలి అలావెళ్ళిపోతున్నాడెందుకు? అన్న ప్రశ్న వచ్చింది శశికి.

"బహుశ ఈ చుట్టు పక్కల అతనికి తెలిసిన వ్యక్తులెవరైనా వున్నారేమో" అన్న సమాధానం శశి మెదడులోకి వచ్చింది.

"అరే శశీ! నిన్ను చూచేరా అతనలా పోతున్నది!" ఎవరో వెన్ను చరచి చెప్పినట్లనిపించింది శశికి.

అప్పటికే అతను దాదాపుగా యాభై గజాల దూరం వెళ్ళిపోయాడు. పోస్టాఫీసు పక్కన సందులోకి వెళ్ళాడు శశి. జేబులోంచి గుడ్డ టోపీ తీసి నెత్తినుంచాడు. పై పెదవిపై సైకిల్ హేండిల్ ఆకారంలో వున్న మీసం తగిలించాడు. పిల్లిగడ్డం పాంట్ జేబులోంచి తీసి తగిలించాడు. రోడ్డుమీద వున్న గులకరాయి తీసి కుడికాలు బూటులోపల వేసాడు. వేసుకున్న బుష్ షర్ట్ విప్పి తిరగేసి తొడుక్కున్నాడు. తెలుపురంగు బుష్ షర్టు తిరగేసేసరికి ముదురు ఎరుపురంగు షర్ట్ అయింది.

నెత్తిన కేప్, హేండిల్‌బార్ మీసం, పిల్లి గడ్డం, ఎర్రరంగు బుష్ షర్ట్‌తో నడివయసు ముస్లిం వ్యక్తి అనుకుంటారెవరైనా... శశిని చూస్తే.

సందులోంచి రోడ్డు మీదకు వచ్చాడు శశి. బూటు లోపల గులకరాయి వల్ల అతడు అప్రయత్నంగానే కుంటుతున్నాడు!

కుంటుతూనే రోడ్డు వారగా చకచకనడిచాడు. పది బారలు పోయేసరికి చిన్న చెవి వ్యక్తి ఆటో ఎక్కటం కనపడ్డది శశికి.

రోడ్డుపక్కన ఫియెట్ కారు ఆగి వుండడం చూచాడు శశి. తాళాలు కారులోనే వుంచి ఎక్కడికో వెళ్ళాడు కారతను. అటూ ఇటూ చూచి చప్పున వెళ్ళి కారులో కూర్చుని స్టార్ట్ చేసాడు శశి.

నెత్తిమీద టోపీ నుదుటి సగభాగాన్ని కప్పి వుంచేట్లు సరిచేసుకుని ఆటోని యాభై గజాల దూరం నుండి ఫాలో అయ్యాడు.

సందులు గొందులు తిరిగి తిరిగి పడమట చేరింది ఆటో. బెంజి సెంటరు అవతల ఆటో ఆపి నడువసాగాడు చిన్న చెవి వ్యక్తి. కారు దిగి అతన్ని ఫాలో అయ్యాడు శశి.ఇద్దరి మధ్య తగు దూరం వుంచి అతను తనను గుర్తించటానికి వీలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నాడు. శశి.

శశి సందు మలుపు అవతల నిలబడి చిన్నచెవి వ్యక్తి షెల్ బార్‌లోకి వెళ్ళడం గమనించాడు!

అయిదు నిముషాలున్నాక కుంటుకుంటూ శశి షెల్ బార్ గేటు వద్దకు వెళ్ళాడు. గేటువద్ద వున్న వాచ్‌మన్ శశి వంక ఎగాదిగా చూచాడు.

"బార్ కహా?" అంటూ అతని చేతిలో పది రూపాయిల నోటు పెట్టాడు శశి.

"సాయెబు మంచి బక్షీస్ యిచ్చాడు"అని మనసులో అనుకుంటూ

"వో బిల్డింగ్ మే హై" అంటూ మేడవంక చేత్తో చూపాడు వాచ్‌మన్.

తూలుతూ, కుంటుకుంటూ ఆలిచిప్ప ఆకారంలో వున్న మేడ దగ్గరకు వెళ్ళాడు శశి. గాజు తలుపులోపలకు నెట్టుకుని ఎ.సి.హాలులో అడుగెట్టాడు.

మంద్రస్థాయిలో ఛానెల్ మ్యూజిక్ వీనులవిందు.